ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
ఆదివారం 31 మార్చి 2024 పేజీలు 8

## శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్...

- వాటర్ ట్యాంక్ ఎప్పుడు కూలుతుందోనని భయాందోళనలో కాలనీవాసులు....
- పట్టించుకోని అధికారులు....



**రుద్రూర్, మార్చ్ 30 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని 9 వ వార్డులో గల శ్రీ రామలింగ చౌడేశ్వరి మాతా ఆలయం ఎదుట ఉన్న వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ఈ వాటర్ ట్యాంక్ ఎప్పుడు కూలుతుందోనని కాలనీవాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వాటర్ ట్యాంక్ మొత్తం పెచ్చులు ఊడిపోయి ఇనుప చువ్వలు బయటకి తెలాయని, ఈ వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరిందని కాలనీనివాసులు ఆరోపిస్తున్నారు. ఈ వాటర్ ట్యాంక్ గురించి పట్టించుకునే నాదుడే కరువయ్యారని, అధికారులు కూడా ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్ ను తొలగించి, నూతన వాటర్ ట్యాంక్ ను నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 30:** పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సంబంధించి సీఎంసీ కళాశాలలో ఓట్ల లెక్కింపు చేపట్టనుండగా, ఈ మేరకు కౌంటింగ్ కోసం చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, అదనపు కలెక్టర్

మిగతా 2లో..

### ఎన్నికలలో ప్రలోభాలను నిలువరించేందుకు

# గట్టి నిఘా

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 30:** ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఎన్నికల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, ఎలాంటి ప్రలోభాలకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారులు గట్టి నిఘా కొనసాగిస్తూ అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ నేతృత్వంలో జరిగిన జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ



సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, ఇతర సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలలో వ్యయ నియంత్రణ ప్రధాన అంశమని, ప్రతి ఖర్చును లెక్కించవలసి ఉంటుందని అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే డబ్బు, మద్యం, కానుకలు, మత్తు పదార్థాలు తదితర వాటిపై గట్టి నిఘా ఉంచాలని, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే కేసులు నమోదు చేసి, ప్రలోభాల కోసం వినియోగించే నగదు, వస్తువులు,

మిగతా 2లో..

# మస్తాపై విగిన అవిశ్వాసం

- మూడో ప్రయత్నంలోనూ విఫలం
- పరీక్షకు హాజరుకాని ఎంపిటిసిలు
- ఎంపిపిగా ప్రభాకర్‌ను ప్రకటించిన ఆర్‌డివో
- కక్షపైరితంగానే నాపై కుట్ర

**ఆర్మూర్/ మాక్లూర్, ప్రజాజ్యోతి, మార్చి 30 :** *అధికారం ఉంటే చాలు పార్టీతో సంబంధం లేకుండా కండువా మార్చుకోవడం పరిపాటిగా మారింది. ఓ పార్టీ అధికారం మరో పార్టీ చేతికి చేరితే నేతలు కూడా మారడం పరిపాటిగా మారుతుంది. మారకపోతే ఇక వేధింపులు లేదా ఆవిశ్వాస తీర్మాణాలు, ఇంక ముందుపోతే అవినీతి ఆరోపణలు ఇలా లెక్కకు మించిన సమస్యలు తప్పవు. అలాంటి తీరు ఇప్పుడు మండల స్థాయి, పట్టణ స్థాయిలో ఆవిశ్వాసాల హవా నడుస్తుంది. ఇలా ఏకంగా ఉమ్మడి జిల్లాలో కీలకమైన డిసిసిబి చైర్మన్, ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్‌లపై ఆవిశ్వాసం నెగ్గిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఆర్మూర్ నియోజక వర్గంలోని మాక్లూర్ ఎంపిపి ప్రభాకర్‌పై సైతం ఆవిశ్వాసం పెట్టారు. ఏలాగైనా గట్టు ఎక్కాలని విశ్వప్రయత్నాలు చేసారు. కానీ చివరికి ఎంపిటీసీ సభ్యులు ఏకపక్షంగా వ్యవహారించడంతో శనివారం పెట్టిన ఆవిశ్వాసం విగిపోయింది.*



### ఇంతకు ఈ సంగతేమిటీ

మాక్లూర్ బిఆర్‌ఎస్ ఎంపిపి ప్రభాకర్‌పై ఓ వర్గం నేత ఆవిశ్వాసం పెట్ట ఎంపిపి పీఠం ఎక్కాలనే ప్రయత్నాలు మొదలు పెట్టారు. కానీ బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నత వరకు ప్రయత్నాలు విఫలం అయ్యాయి. చివరకు ఎన్నికలకు ముందు కూడా బిఅర్‌ఎస్ నుంచి బిజెపిలోకి చేరిన నేతలు కొందరు మాక్లూర్ ఎంపిపి సీటుపై కన్నెసారు. దీనికి తోడు ఆర్మూర్‌లో బిజెపి ఎమ్మెల్యేగా రాకేష్‌రెడ్డి గెలవడంతో కొందరు ఎంపిటిసిలు అ పార్టీలో చేరి ఆవిశ్వాస ప్రయత్నాలు చేసారు. కానీ నిజాయితీగా వ్యవమారించిన ఎంపిటిసిలు అప్రమత్తంగా వ్యవహారించడంతో బిజెపిలో అ ప్రయత్నాలు విఫలం అయ్యాయి. మాక్లూర్ జనరల్ స్థానంలో ఎంపిపి పీఠాన్ని దళితుడైన గుత్ప ఎంపిటిసి మస్తా ప్రభాకర్‌కు అప్పటి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఎంపిపిగా అవకాశం కల్పించారు. కానీ

మిగతా 2లో..

## ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ

(మొదటిపేజీ తరువాయి..)
అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఇతర సహాయ రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుతో పాటు నిజామాబాద్ అర్బన్, రూరల్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కూడా సీఎంసీలోనే చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను, ఆయా సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు గదులు, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లు, వసతులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నిశితంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్ల వద్ద సీ.సీ కెమెరాల ఏర్పాటు, తాగునీరు, విద్యుత్, కౌంటింగ్ టేబుల్స్, కౌంటర్లు, ఇతర సదుపాయాలకు సంబంధించి కొనసాగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిసి కెమెరాల నిఘాలో నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని చోట్ల విద్యుత్ వసతి, ఫ్యాన్లు, లైట్లు పని చేస్తున్నాయా లేదా అన్నది పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని ట్రాన్స్కో ఏ.డీ.ఈ రాజశేఖర్ ను ఆదేశిస్తూ, ప్రత్యామ్నాయంగా జెనరేటర్ సదుపాయాన్ని కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా అన్ని స్ట్రాంగ్ రూంలలో ఫైర్ అలారమ్ లను తప్పనిసరిగా అమర్చాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మురళి మనోహర్ రెడ్డిని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని, ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఆర్డీఓలు రాజాగౌడ్, రమేష్ రాథోడ్, కార్మిక శాఖ అధికారి యోహాన్, విజయేందర్ రెడ్డి, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## పీ.ఓలు, ఏ.పీ.ఓలకు ప్రయోగాత్మక శిక్షణకై ఈవీఎంల కేటాయింపు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 30:**



పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రయోగాత్మకంగా శిక్షణ అందించేందుకు వీలుగా కట్టుదిట్టమైన భద్రత నడుమ శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంలను కేటాయించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎం ల కేటాయింపు జరిగింది. ఎన్నికల నిర్వహణ కోసం నియమించబడిన పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ ఆయా సెగెంట్లకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఈవీఎంలను తరలించారు. ఈ ప్రక్రియలో బోధన్ ఆర్డీఓ రమేష్ రాథోడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ప్రలోభాలను నిలువరించేందుకు గట్టి నిఘా

(మొదటిపేజీ తరువాయి..)
మద్యం నిల్వలు తదితర వాటిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఇందుకు నియమించిన ఫ్లైయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్, వీడియో వీవింగ్ బృందాలు, సెక్టోరల్ అధికారులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు. ఆబ్కారీ, రవాణా, వాణిజ్య పన్నులు తదితర శాఖల సిబ్బందితో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, 10 లక్షలు పైగా డబ్బు పట్టుపబడిన సందర్భంలో ఆదాయ శాఖ అధికారులకు సమాచారమందించాలన్నారు. గిఫ్ట్ వస్తువుల రవాణాపై వాణిజ్య పన్నుల అధికారులు దృష్టి పెట్టాలన్నారు. తనిఖీలకు సంబంధించిన వివరాలను నిర్ణీత నమూనాలో రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని హితవు పలికారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు వాటిని పరిశీలించేందుకు అవకాశం ఉన్నందున రికార్డుల నిర్వహణ సక్రంగా చేపట్టాలని సూచించారు. అనుమానాస్పద ఆన్ లైన్ బ్యాంకు లావాదేవీలపై రోజు వారీగా నివేదిక అందించాలని, ఎక్కువ మొత్తంలో నగదు బదిలీ జరిగే ఖాతాలను గుర్తించి వివరాలు సమర్పించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావును ఆదేశించారు. అక్రమ మద్యం నిల్వలు, మద్యం రవాణాపై దాడులు నిర్వహించాలని ఆబ్కారీ అధికారులకు సూచించారు. వైన్ షాప్ లలో సి.సి కెమెరాలు పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, గతేడాది మార్చ్, ఏప్రిల్, మే నెలల్లో జరిగిన మద్యం అమ్మకాల వివరాలను ఏ.ఆర్.ఓలకు అందించాలని, దీనివల్ల ప్రస్తుతం మద్యం అమ్మకాలలో ప్రలోభాల పర్వాన్ని గుర్తించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులలో కార్గో సేవల ద్వారా, రైల్వే ద్వారా ఏవైనా వస్తువులను ఎన్నికలలో ప్రలోభాల కోసం పంపిస్తున్నారనే అనుమానం కలిగితే, వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఆర్టీసీ, రైల్వే అధికారులకు సూచించారు. ముఖ్యంగా చీరలు, హ్యాండ్ బ్యాగులు, టోపీలు, టీ-షర్టులు వంటి వాటిని పెద్ద మొత్తంలో కార్గో సేవలు వంటి వాటి ద్వారా దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున కట్టుదిట్టమైన నిఘా ఉంచాలన్నారు. సీ.పీ కల్మేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి విస్తృత తనిఖీలు చేస్తూ పలుచోట్ల నగదు తో పాటు మద్యాన్ని పట్టుకున్నామని అన్నారు. గత శాసన సభ ఎన్నికల తరహాలోనే ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలలోనూ ఆయా శాఖల అధికారులు చక్కటి సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తూ అక్రమ నగదు, మద్యం, కానుకల పంపిణీ వంటి ప్రలోభాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మస్తాపై విగిన అవిశ్వాసం

(మొదటిపేజీ తరువాయి..)
ఎన్నికలకు ముందు జనరల్ సీటు నుంచి ఎంపిపిని తప్పించే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. ఇలా బిఆర్ఎస్‌లోని ఎంపిటిసిలు ఒకరిద్దరు బిజెపిలో చేరారు. అక్కడ కుదరకపోవడంతో అక్కడి నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ నేత వినయ్‌రెడ్డి సహకారంతో మరోసారి ఆవిశ్వాసానికి చక్రం తిప్పారు. ఇలా ఒకటి, రెండు, మూడు సార్లు జరిగిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. చివరగా ఎంపిటిసిలను కూడబెట్టుకొని ఆవిశ్వాసానికి శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. నిజామాబాద్ ఆర్‌డివో నేతృత్వంలో ఆవిశ్వాస పరీక్ష నిర్వహించారు. కానీ ఎంపిపి ప్రభాకర్ పై పెట్టిన ఆవిశ్వాసం విగిపోయింది.

### విగిపోయిందిలా...

ఫిబ్రవరి 13న 9 మంది ఎంపిటిసిలు ఎంపిపిపై ఆవిశ్వాసానికి నోటీసులు ఇచ్చారు. దీంతో శనివారం (30న) ఆవిశ్వాస పరీక్షను ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రావాల్సిన 9 మందిలో 8 మంది మాత్రమే సమావేశానికి హాజరు అయ్యారు. అప్పటికే ఆర్‌డివో రాజేంద్రకుమార్ ముందు హాజరు అయిన ఎనిమిది మంది సభ్యులు మా తరుపున కోరం సభ్యులు రావాల్సి ఉందని చెప్పి బయటకు వెళ్లి పోయారు. అ తర్వాత పరీక్ష సమయం పూర్తి కావస్తున్నప్పటికి ఎవరు రాకపోవడంతో ఆర్‌డివో ఆవిశ్వాస పరీక్ష విగిపోయిందని ప్రకటించారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కొనసాగుతున్న క్యాంపులో నుంచి ఓ ఎంపిటిసి బిఆర్ఎస్‌లో చేరడంతో వారి సంఖ్య తగ్గిపోయింది. నెల రరోజుల పాటు సాగిన క్యాంపు నుంచి ఓ సభ్యుడు జారీపోవడంతో కాంగ్రెస్ నేతలకు ఆవిశ్వాసంలో ఓటమి తప్పలేదు.

### కక్షపూరితమే...

కాంగ్రెస్ నేతలు కావాలనే కక్షపూరితంగా వ్యవహారించి ఎంపిపి పదవి నుంచి తొలంగించాలనే ప్రయత్నం చేసారని మాక్లూర్ ఎంపిపి మస్తా ప్రభాకర్ తెలిపారు. అయిదేళ్లు నిజాయితీగా పని చేస్తే కొందరు ఎంపిటిసిలను ప్రలోభపెట్టి నాపై ఆవిశ్వాసం పెట్టారు. బిజెపిలో కుట్ర జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మరికొందరు కుట్ర చేసారు. కానీ కొందరు ఎంపిటిసిలు నిజాయితీగా వ్యవహారించి ఓటింగ్ కు దూరంగా ఉన్నారు. అందుకే ఆవిశ్వాస పరీక్ష విగిపోయింది. ఇదంతా కొందరు నేతలు కక్షపూరితంగా వ్యవహారించి ఇలా చేసారని తెలిపారు.

# రసాభాసగా మహాజన సభ




**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 30**
మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంఛార్జి చైర్మెన్ బురోల్ల అశోక్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన 83 వ,మహాజన సభ రసాభాసగా కొనసాగించింది.సంఘంలో సుమారు కొన్ని లక్షల అవకతవకలకు గత చైర్మెన్, పాలక మండలి సభ్యులు అవినీతికి పాల్పడ్డారని పరపతి సంఘ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సంఘా కార్యవర్గ సభ్యులకు,రైతులకు కొంత సేపు వాగ్వాదం నెలకొంది.కొన్ని లక్షల నిధులు దుర్వినియోగం జరిగిన అప్పటి డిసిఓ సింహాచలం ఎలాంటి రికవరీ చేయలేదు.రైతులు అప్పట్లోనే ఎల్ టి లోన్ లు చెల్లిస్తే సహకార సంఘ రసీదులు ఇచ్చి నగదును మాత్రం సంఘంలో జమా చేయలేదన్నారు.ప్రస్తుతం యసంగి ధాన్యం వచ్చే నెల ఒకటో తారీకు నుంచి కొనుగోలు చేయడానికి సభ్యులందరూ తీర్మానం చేశారు.దుర్వినియోగమైన నిధులు రికవరీ చేయాలని సంఘ సభ్యులు,సహకార సిబ్బందిపై ఒత్తిడి తెచ్చారు.ఈ విషయాన్ని డిసిఓ వద్దకు తీసుకువెళ్తామని ఆయన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పీఏసిఎస్ చైర్మెన్ బురోల్ల అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ముట కాశీనాథ్,రమేష్,హర్జు నాయక్,గంగారాం,గుండరం శేకర్,ప్రసాద్,ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ నాయకులు డేగ పోశెట్టి, గంగాధర్ గౌడ్,మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,డాక్టర్ గంగన్న,శ్రీనివాస్,కార్యదర్శి సంతోష్, విజయ్, నవీన్,శ్యామ్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పీ.ఓలు, ఏ.పీ.ఓలకు ప్రయోగాత్మక శిక్షణకై ఈవీఎంల కేటాయింపు

**నిజామాబాద్ , మార్చి 30 (ప్రజాజ్యోతి)**
పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రయోగాత్మకంగా శిక్షణ అందించేందుకు వీలుగా కట్టుదిట్టమైన భద్రత నడుమ శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంలను కేటాయించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎం ల కేటాయింపు జరిగింది. ఎన్నికల నిర్వహణ కోసం నియమించబడిన పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ ఆయా సెగెంట్లకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఈవీఎంలను తరలించారు. ఈ ప్రక్రియలో బోధన్ ఆర్డీఓ రమేష్ రాథోడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్టాల్ పోటీలకు సుదపల్లి విద్యార్థిలు ఎంపిక



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 30:**
సుద్దపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల కు చెందిన విద్యార్థిలూ లికిత ,గంగోత్రి, నిశిత జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనారని ప్రిన్సిపల్ గోదావరి మేడం గారు తెలిపారు. ఈ నెల నేరేడు కొండ, అదిలాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి ఈనెల ఔరంగాబాద్ మహారాష్ట్రలో నిర్వహించే 29 నుండి 1వరకు జరగబోయే జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ దీప్తివాణి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వనిత, పిడి నల్లూరి లత సాఫ్ట్బాల్ అకాడమీ కోచ్ వేముల మౌనిక అభినందించారు.

## డొంకేశ్వర్ మండలం లోని నాయకులు కాంగ్రెస్ లో చేరిక....



**(ప్రజాజ్యోతి, నందిపేట్)**
ఆర్మూర్ నియోజకవర్గ డొంకేశ్వర్ మండలంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు ఆ పార్టీని వీడి శనివారం కాంగ్రెస్ లో చేరారు. నుత్పల్లి ఎంపీటీసీ సంజీవ్ ,తొండకూర్ మాజీ సర్పంచ్ దశ గౌడ్ లను ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దేగం గంగారెడ్డి , మారంపల్లి లిఫ్ట్ ఛైర్మెన్ భోజరెడ్డి ,మండల అద్యక్షుడు భూమేష్ రెడ్డి , వెల్మల్ గోపి ,సాయినాథ్ గౌడ్ ,పిప్పేరా సాయి రెడ్డి ,మచ్చర్ల జితేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండగకి ముస్తాబవుతున్న ఈద్గాలు.....

**రుద్రూర్, మార్చ్ 30 (ప్రజా జ్యోతి) :**
ముస్లిం సోదరులు అతి పవిత్రంగా భావించే ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ పండగ కోసం మండలంలో ఉన్న ఈద్గాలు ముస్తాబవుతున్నాయి. అత్యంత వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండగ రోజు నమాజ్ ప్రార్ధనలు చేసే ఈద్గా మైదానాలు సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈద్గాలను రంగురంగులతో శోభాయమానంగా అలంకరిస్తున్నారు. ఈద్గా ప్రాంతంలో ఉన్న ఖబరస్తాన్ లను శుభ్ర పరుస్తున్నారు. ఏప్రిల్ 10న నెలవంక కనిపించగానే 11న ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ పండుగను దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు పండగను జరుపుకోనున్నట్లు మాజీ ఎంపీటీసీ హబీబ్ ఖాన్ తెలియజేస్తారు. అక్బర్ నగర్ గ్రామంలో ఈద్గాను సైతం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. మాజీ ఎంపీటీసీ హబీబ్ ఖాన్, మజీద్ సదర్ షేక్ మొహమ్మద్ దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.



# కోటగిరి కొత్త బస్టాండ్ వద్ద చలివేంద్రం ప్రారంభం

**కోటగిరి, మార్చి 30, ప్రజా జ్యోతి**
కోటగిరి మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ప్రారంభిం చారు కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ పెద్దలు ఉమాకాంత్ దేశముఖ్ ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ యువకులు చలివేంద్రం ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమ న్నారు వేసవికా లంలో ప్రయాణికుల కోసం దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవా కార్యక్రమంలో యువకులు పాల్గొనడం హర్షనీయమ న్నారు చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని యువ కులు సేవా కార్యక్రమాలలో ముందుకు సాగాలని కొనియాడారు పార్టీలకు అతీతంగా యువకులు ఇలాంటి కార్యక్ర మాలకు ముందుకు రావడం హర్షిని యమని రాబో యే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలకు చేయూత నందిస్తామని గ్రామ పెద్దలు పేర్కొన్నారు వేసవికాలం తోపాటు ధాన్యం ఆరబోసే రోజులు కావడంతో రైతులు ప్రయాణికులు బాటసారులు అన్ని వర్గాల




ప్రజలకు ఉపయోగపడేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు తొలి రోజు చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిమసాయిరెడ్డి, తెల్ల రవికుమార్, బిజెపి మండల అధ్యక్షులు యముల నవీన్, బర్ల మధు, కప్ప సంతోష్, పి అనిల్, దౌలయ్య, చత్రపతి శివాజీ యూత్ నిర్వాహకులు బాన్సువాడ హనుమాన్లు, గాండ్ల గోపి, ఎక్కర్ల వీరేశం, యోగేశ్వర్, అరుణ్ గౌడ్, పెద్ద కాపు శ్రీకాంత్, శ్యామల కులకర్ణి, గాండ్ల మధు, వినోద్ పటేల్, నీలి శివ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

*ఇఫ్టూ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్*

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 30:**
రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోపాల్ ఎంపీడీఓ కార్యాలయ ఇన్చార్జికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,769 గ్రామపంచాయతీల్లో వేలాదిమంది మల్టీపర్పస్ కార్మికులకు సుమారు 5, 6 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అతి తక్కువ వేతనాలతో పస్తులు ఉంటూ, పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రెగ్యులర్గా రాకపోవడంతో ఇంటి అద్దెలు, కిరాణా సరుకులు, పిల్లలకు చదువులు, వైద్యం విషయంలో కూడా అవస్థలు పడుతున్నారన్నారు. గ్రామపంచాయతీలో డబ్బులు లేవని, స్పెషల్ ఆఫీసర్ సంతకాలు కాలేదని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు




ఇవ్వట్లేదని ఇలా అనేక రకాల సాకులతో కార్మికుల కడుపులు కాల్చడం ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక నిధి, బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. నెలలుగా పెండింగులో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనియెడల యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సీహెచ్ సాయగౌడ్, జీపీ కార్మికులు జి.శేఖర్, టి.లక్ష్మణ్, జి.గంగాధర్, జి.లక్ష్మణ్, రాములు తోకల రాజు, విటల్, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోతంగల్ గ్రామంలో ముస్లిం నిరుపేద కుటుంబాలకు రంజాన్ కిడ్స్ పంపిణీ

కోటగిరి, మార్చి 30, ప్రజా జ్యోతి
పోతంగల్ మండలంలోని పాత పోతంగల్ గ్రామంలో 20 ముస్లిం నిరుపేద కుటుంబాలకు మాజీ కోషన్స్ సభ్యులు ఎంఎ హకీమ్ మాజీ జెడ్పిటిసి పుప్పల శంకర్, మాజీ ఎంపీపీ గంధపు పవన్, వారి చేతుల మీదుగా శనివారం 13 రకాల పంట సామాగ్రి కిడ్స్ ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పుప్పల శంకర్ మాట్లాడుతూ పోతంగల్ గ్రామంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ పురస్కరించుకొని రంజాన్ తోఫాను అందజేయడం చాలా గర్వకారణం అన్నారు ఒక కిడ్స్ 13 రకాల వంట సామాగ్రి కి 1250 రూపాయలు ఖర్చుయిందన్నారు నిరుపేద ప్రజలకు ఎంఎ హకీమ్ గతంలో జల్లపల్లి ఫారం గ్రామంలో పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఆర్థిక సహాయం గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు ఇలాంటి మనస్తత్వం అందరికీ రాదు కొందరికి ఉంటుందని ఆయన గురించి కొనియాడారు ఈ సందర్భంగా హకీమ్ మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి ఏదో సేవ చేద్దామని ఉద్దేశంతో మొదలు పెట్టిన కార్యక్రమాన్ని పక్క గ్రామంలో ఉన్న నిరుపేద ముస్లింలు ఉన్నారని దత్తు అనే వ్యక్తి తెలిపారని వారికి పేదవారి కుటుంబ సభ్యుల పేర్లు రాసి ఇవ్వమని తెలుపగా ఆయన 20 కుటుంబాల పేర్లు తెలిపారు వారికి రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండగను సంతోషంగా జరుపుకోవాలని ఈ కానుకలను అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సబ్జాత్, బాబా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు వాజిత్, దేవి సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

*- పదవ తరగతి పరీక్షలకు ఒకరు గైర్హాజర్....*



**రుద్రూర్, మార్చ్ 30 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, అంబం గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలలో శనివారం నాటికి పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని మండల విద్యాశాఖ అధికారి శాంత కుమారి తెలిపారు. ఈనెల 18న ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు శనివారం సోషల్ పరీక్షతో రెండు కేంద్రాలలో 372 మంది విద్యార్థులకు గాను 371 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాశారని ఒకరు గైర్హాజర్ అయినట్లు ఆమె తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారులు పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. పరీక్షలు జరుగుతున్నంత సేపు రుద్రూర్ ఎస్సై అప్పారావు ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధిస్తూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారని, ఫ్లయింగ్ స్కేట్ బృందాలు పర్యటిస్తూ తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సిరికొండ, మార్చ్ 30 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మండల కేంద్రంలో శనివారం ఐ.కె.పి కొనుగోలు కేంద్రాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ సాయ గౌడ్, డి పి ఎం సాయిలు సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం పిడి సాయ గౌడ్ మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని కోరారు. ధాన్యం శుభ్రంగా ఆరబెట్టి మ్యాచర్ 16 నుండి 18 వరకు వచ్చే విధంగా రైతులు చూసుకోవాలని, ప్రభుత్వం మద్దతు ధరను కల్పిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎం సత్యానంద్, సిసిలు నరసయ్య, శేఖర్, పుష్ప, వివో ఏ లు రాంచందర్, స్వరూప, వివో అధ్యక్షులు మల్లెల సునీత, జయ, నాగమణి, రైతులు శ్రీనివాస్, హనుమ గౌడ్, నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**వర్ని ప్రజాజ్యోతి మార్చ్ 30:**



వర్ని మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల మినార్ పల్లి , సంగం గ్రామాలలో శనివారం వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం అయ్యాయి. జిల్లా సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ పల్లె పాపయ్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో క్లస్టర్ ఆఫీసర్ రవీందర్, ఏ ఈ ఓ అనుజా, సంఘ సి.ఈ.ఓ.లు హనుమాండ్లు, అశోక్ , సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం....



**రుద్రూర్, మార్చ్ 30 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని రాయకూర్, రాణంపల్లి, చిక్కడపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా ల ఆధ్వర్యంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోరాదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఆయన తెలిపారు. ఏ – రకం ధాన్యం రూ. 2203, బి – రకం ధాన్యం రూ. 2183 ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణి, సంఘ ఇంచార్జ్ సిఈఓ సాయి కిరణ్, సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జి ను కలిసిన నూతన బార్ అసోసియేషన్ సభ్యులు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 30:** బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందినటువంటి నూతన కార్యవర్గం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత ను మరియు ఇతర న్యాయమూర్తులు కనకదుర్గ,%%. శ్రీనివాస్, చిరంజీ ఆశా లత, శ్రీకాంత్ బాబు, శ్రీనివాసరావు గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్ గారు, ప్రధాన కార్యదర్శి వసంతరావు, ఉపాధ్యక్షులు పి రాజు ,కోశాధికారి దీపక్, స్పోర్ట్స్ సెక్రటరీ ఆయుభ్, లైబ్రరీ సెక్రటరీ పిల్లి శ్రీకాంత్ మహిళా ప్రతినిధి కవిత రెడ్డి, కార్యవర్గ సభ్యులు చక్రవర్తి, శివాజీబోస్లే, డి. రవి, లక్ష్మీనారాయణ , అరేటి. నారాయణ, రజిత ,అందరికీ న్యాయమూర్తులు అందరూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై సాలూర మండల కేంద్రంలో ధర్నా

**జీపీ లలో పనిచేసే కార్మికుల, ఉద్యోగుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి**

**గతంలో చేసిన సమ్మె కాలపు వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి**

**ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నట్లు ప్రతి నెల ఒకటో తారీఖున గ్రామ పంచాయితీ లలో పనిచేస్తున్న కార్మికులు,ఉద్యోగులకు జీతాలను చెల్లించాలి**

**లేనియెడల భవిష్యత్తులో తీవ్రమైన పోరాటానికి వెళ్లవలసి వస్తుంది**




**బోధన్ మర్చ్ 30(ప్రజా జ్యోతి)** గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సాలూర మండల కేంద్రంలో ధర్నా చేసి, తాసిల్దార్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ మండల పరిధిలోని సాలూర,తగ్గేల్లీ, ఖాజాపూర్, హున్సా, మందర్న తదితర గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల మొదటి తారీఖున ప్రతినెలా మొదటి తారీఖున వేతనాలను చెల్లించకపోవడంతో అనేక ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున చెల్లిస్తున్న మాదిరిగానే గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో సమ్మె చేసిన కాలపు వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాల కోసం గ్రామ కార్యదర్శులను, పై అధికారులను అడిగితే గ్రామపంచాయతీలలో డబ్బులు లేవని కొందరు కొత్తగా స్పెషల్ ఆఫీసర్ సంతకాలు కాలేదని కొందరు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వట్లేదని మరికొందరు ఇలా అనేక రకాల సాకులతో కార్మికుల కడుపులను కాల్చడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని భావిస్తున్నామన్నారు. ప్రతి నెల నెలా జీతాలు వచ్చే విధంగా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధిని, బడ్జెట్ను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీలలో పనిచేసే కార్మికులకు,ఉద్యోగులకు పెండింగ్ ఉన్న జీతాలను వెంటనే చెల్లించి, ప్రతి నెల ఒకటవ తేదీన వారి జీవితాలను చెల్లించుటకు తగిన చర్యలను తీసుకోవాలని లేనియెడల భవిష్యత్తులో తీవ్రమైన పోరాటానికి వెళ్లవలసి వస్తుందని బి.మల్లేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.శంకర్,కే. గంగాధర్,బి. సతీష్, ఎస్. రాములు, ఓ. రాహుల్, సాయిలు, శంకర్,లక్ష్మీబాయి, సక్కుబాయి,సావిత్రి,గంగవ్వ, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

# మాక్లూర్ ఎంపీపీ పై వీగిన అవిశ్వాసం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 30** మాక్లూర్ ఎంపీపీ,వైస్ ఎంపీపీ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.ఎంపీపీ మస్తా ప్రభాకర్,వైస్ ఎంపీపీ సుక్కి సుజాత లపై అవిశ్వాసం పెడుతూ గత నెల 13 న,9 మంది ఎంపీటీసీలు నిజామాబాద్ ఆర్డీఓ కు నోటీసు అందించారు.దీంతో ఆర్డీఓ రాజేంద్ర కుమార్ శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ పై,12:30 గంటలకు వైస్ ఎంపీపీ పై అవిశ్వాసంపై ఓటింగ్ జరగాల్సి ఉండగా 8 ఎంపీటీసీ సభ్యులు హాజరై మా యొక్క కోరం ఇంక రావాల్సింది ఉందని వెనుదిరిగి వెళ్ళిపోయారు.తర్వాత సభ్యులు ఎవరు రానందున దీంతో అవిశ్వాసం విగినట్లు ఆర్డీఓ రాజేంద్ర కుమార్ ప్రకటించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కొందరు ఎంపీటీసీలు కాంగ్రెస్ లో చేరారు.ఆ పార్టీ బలం పెరగడంతో 9 మంది ఎంపీటీసీలు అవిశ్వాసం ప్రకటించారు.అప్పటి నుంచి కాంగ్రెస్ క్యాంప్ నిర్వహిస్తోంది.చివరి నిమిషంలో ఓ ఎంపీటీసీ బీఆర్ఎస్ గూటికి చేరడం.తీర్మానానికి అవిశ్వాసం వీగి కాంగ్రెస్ ఆశలు గల్లంతయ్యాయి.





***చెంప పెట్టు...చెప్పు దెబ్బ***

***ఎంపీపీ ప్రభాకర్***

అవిశ్వాసం వేగిన అనంతరం ఎంపీపీ మస్తా ప్రభాకర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడరు.దళితుడినైన నేను ఎంపీపీ గా ఉండటం కొంత మందికి ఇష్టం లేక నాపై కక్ష పూరితంగా నోటీసులు ఇచ్చి అవిశ్వాసం ఏర్పాటు చేశారన్నారు.నన్ను అధికార పార్టీ బలంతో భయాందోళనకు గురి చేసిన బయపడనాన్నరు.జనరల్ కోటలో ఎంపీపీ అయినందున అగ్ర వర్ణ కులస్తులు ఓర్వలేకపోతున్నరన్నారు.చెంప పెట్టు..చెప్పు దెబ్బ అని అభివర్ణించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు టపాసులు కాల్చి, ఎంపీపీ ప్రభాకర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామల మాజీ సర్పంచ్లు, బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 30:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తేదీ 02-04-2024 నుండి నిజామాబాద్ ,సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ,ప్రారంభం కానున్నది కావున ఇట్టి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నందు లక్ష రూపాయలు మరియు లక్ష రూపాయలకు పైబడిన సైబర్ నేరాలకు గురైనా కేసులో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయబడుతుంది.కావున ఎవరైనా పిర్యాదు చేయదలచిన వారు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, నిజామాబాద్, పోలీస్ కమిషనర్ ఆఫీసులో ఫిర్యాదు ఇవ్వగలరు. లక్ష రూపాయలకు దిగువన గల సైబర్ క్రైమ్ కేసులు స్థానిక పోలీస్ స్టేషన్ల లో ఫిర్యాదు చేయగలరు.

నోట్: సైబర్ క్రైమ్ నకు గురైన వెంటనే 1930 కి కాల్ చేయాలి (లేదా) www.cybercrime.gov.in పోర్టల్ లో పిర్యాదు నమోదు చేయాలి.

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
8712665554- DSP
8712665587- CI




# పదవి విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోళ్ళు కార్యాక్రమం

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 30:
నిజామాబాద్ పోలీస్ శాఖలో మార్చ్ 31న "పదవి విరమణ" చేయడం జరుగుతున్న నేపద్యంలోని వారి వివరాలు
మార్చ్ నెలలో పదవి విరమణ చేసిన సిబ్బంది

1. దోమెవార్ గోవింద్ ఆఫీస్ సూపరింటెండెంటు, కమీషనరేటు కార్యాలయం, నిజా- మాబాద్ పోలీస్ శాఖలో (39) సం?ల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ " పొందినారు.
2. జి. శ్యామ్ సుందర్ రావ్, ఎస్.ఐ. పోలీస్ కంట్రోల్ రూమ్, నిజామాబాద్ పోలీస్ శాఖలో ( 35 ) సం?ల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ" పొందినారు.
3. ఎన్. గణేష్, ఎస్.ఐ, టౌన్ 6 పి.యస్ నిజామాబాద్ పోలీస్ శాఖలో (41) సం?ల సర్వీసు పూర్తి చేసి "పదవి విరమణ" పొందినారు.




నేడు వీరి " పదవి విరమణ" వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది. వీరికి శాలువలతో సత్కరించి" పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు (జ్ఞాపికలతో) " ఘనంగా సత్కరించడం జరిగినది.

ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ కల్మేశ్వర్ సింగెనవర్, ఐ.పి.యస్., మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటిరిమార్కు లేకుండా పదవివిరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని మీరు డిపార్టుమెంటల్కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని, పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని, మీరు మరియు మీ కుటుంభ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు.ఈ వీడ్కోళ్లు సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం, ఆఫీస్ సూపరింటెండెంటు శ్రీశంకర్ , జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ షకీల్ పాషా మరియు వారి కుటుంబ సభ్యులు హాజరుకావడం జరిగింది.

